REGD: NO. H. 18

విడిప్రతి 0-20 న. పై.

7-2-64 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 6



## అమృత్‌కౌర్ అస్తమయం

గాంధీజీ అనుంగు అనుచరురాలు; రెడ్‌క్రాస్‌వంటి సేవాసంస్థలకు అధ్యక్షత వహిస్తున్న సేవాపరాయణి; కేంద్ర మాజీ ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ 6 తేది ఉదయం ఢిల్లీలో హఠాత్తుగా కాలధర్మం చెందినది. ఆమెవయస్సు 77 సంవత్సరాలు.

# శ్రీ నీలం సంజీవరెడ్డి నిష్క్రమణ ఖాయమేనా?

# ముఖ్యమంత్రిత్వానికి శ్రీ సూకల రామచంద్రారెడ్డిగూడా అభ్యర్థా?

## సంజీవరెడ్డిగారే ముఖ్యమంత్రిగా కొనసాగాలని శ్రీ సంజీవయ్య అభిప్రాయం?

(మా రాజకీయ పరిశీలకుడు)

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డుకు సంజీవరెడ్డిగారి రాజీనామా ఆమోదించడమా లేదా అనేది ఒక సున్నితమైన, క్లిష్ట సమస్య అయినా; శ్రీ సంజీవరెడ్డిగారికి సంబంధించినంతవరకు వారినిర్ణయంమార్చుకోరనే ననిపిస్తుంది. శ్రీ సంజీవరెడ్డిగారి రాజీనామాను ఆమోదించడమంటే, కోర్టు తీర్పులలో చిక్కుకునే ప్రతిమంత్రి రాజీనామా చేయాలనే సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టినట్లవుతుంది. ఇంతకుముందు పంచాయతీ ముఖ్యమంత్రి విషయంలో సుప్రీంకోర్టు కొన్ని విమర్శలు చేసినా, వాటివల్ల శ్రీ కైరాన్ రాజీనామాచేయవలసిన అవసరం లేదని ప్రధాని శ్రీ నెహ్రూ తీర్పుచెప్పారు. ఇప్పుడు సంజీవరెడ్డిగారి రాజీనామాను ఆమోదించుటకు అదొక ప్రతిబంధకమవుతుంది. కాని కైరాన్ విషయంలో రాజీనామాకు ఆయన సిద్ధపడలేదు. సంజీవరెడ్డి గారుమాత్రం కోర్టుతీర్పు పత్రికలలో ప్రకటితం అయ్యాకావడంతోనే తాసై రాజీనామా ప్రకటించారు. పైగా న్యాయసంబంధమైన, సాంకేతికమైన అంశాలు ఆధారంగా తాము పదవిని కాపాడుకోదలచలేదనిగూడా వారు స్పష్టంగా ప్రకటించారు. అందువల్ల పార్లమెంటరీబోర్డు శ్రీ సంజీవరెడ్డిగారి రాజీనామాను అంగీకరించకతప్పదనే భావించబడుతున్నది.



శ్రీ సంజీవరెడ్డిగారి రాజీనామా సంకల్పాన్ని అన్నిపత్రికలు, దాదాపు అందరు నాయకులు హర్షించారు. ప్రజాస్వామ్య సత్సాంప్రదాయాలదృష్ట్యా వారి రాజీనామా ఆమోదించబడవలసిందేననిగూడా వాదించబడుతున్నది. సంజీవరెడ్డిగారి ప్రకటనదృష్ట్యాను, దేశంలో ప్రకటితమైన అభిప్రాయాలదృష్ట్యాను, ముఖ్యమంత్రి నిర్ణయంలో మార్పువుండదనే వూహించబడుతున్నది. శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిత్వమ్నుండి నిష్క్రమించడం ఖాయమనే భావించబడుతున్నది.


శ్రీ సంజీవరెడ్డిగారు వైదొలగితే ముఖ్యమంత్రి ఎవరు అనే వూహాగానాలు జరుగుతున్నవి. శ్రీ సంజీవరెడ్డిగారికి సంబంధించినంతవరకు- శ్రీ బ్రహ్మానందరెడ్డిగారుతప్ప-రెండవ ఆలోచనలేదు. ఎందువల్లనంటే గతంలో రెండుమూడు పర్యాయాలు శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిత్వపకాశాలను జారవిడుచుకున్నారు. మొదటి పర్యాయం తాను కాంగ్రెస్ అధ్యక్షుడుగా పోయిఉన్నపుడు శ్రీ సంజీవరెడ్డి శ్రీ బ్రహ్మానంద

—కొరవ 7 వ పేజీలో

## కోడెల అమ్మకం

బండ్లకు పనికివచ్చు సైజువారి కోడెలను విడివిడిగాను మొత్తముగాను సరసమైన ధరలకు అమ్మబడును. కావలసినవారు ఈ క్రింది అడ్రసుకు రాగోరుతాను.

నెల్లూరు వెంకటరెడ్డి.
మద్దూరుపల్లె.
రాపూరు తాలూకా - నెల్లూరుజిల్లా.



కలెక్టరుగా ఉద్యోగ విరమణగావించి వాల్తేరుకు పోతున్న శ్రీ ఎం. వి. రాజగోపాల్‌కు నెల్లూరు రైల్వేస్టేషన్‌లో అపూర్వమైన వీడ్కోలు దృశ్యం. (ఫోటో : ఎతిరాజ్)

# హైకోర్టులో మైకాఎగుమతిదార్ల దావా

## కన్సయిన్‌మెంటు పద్ధతి రద్దు రాజ్యాంగ విరుద్ధమని వాదం

మైకాను కన్సయిన్‌మెంటు పద్ధతిన ఎగుమతిచేసే విధానంపై నిషేధంవిధిస్తూ ప్రభుత్వం జనవరి 6 తేదిన జారీచేసిన వుత్తర్వు రాజ్యాంగవిరుద్ధమని, వెంటనే ఆ ఉత్తర్వును రద్దుచేయాలని జనవరి 31 తేదిన శ్రీ పి. వి. సుబ్బారెడ్డి తదితర 17 మంది గూడూరు మైకా వ్యాపారస్థులు హైకోర్టులోచేసిన రిట్‌ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటేగారు అడ్మిట్ చేసుకొన్నారు. శ్రీ పి. వి. సుబ్బారెడ్డి ప్రభృతులు పైలుచేసిన అఫిడవిట్ సారాంశాన్ని దిగువ యిస్తున్నాము.

బ్రిటన్, అమెరికా, రష్యా, జపాన్, మొదలైన దేశాలతో మేము గత ఇరవై సంవత్సరాలనుండి ఎగుమతి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాము. అనేక సంవత్సరాల నుండి అమలులోవున్న కన్సయిన్‌మెంటు పద్ధతిన మైకా ఎగుమతి వ్యాపారం జరుగుతున్నది. ఎగుమతి, దిగుమతుల కంట్రోలు చట్టం (1947) మూడవ సెక్షన్ క్రింద 'రైటెన్సు'తో ప్రమేయంలేకుండానేమైకాను ఎగుమతి చేసుకోవడానికి అవకాశంవుంటూ వచ్చింది.

జనవరి 6 తేదీన ఎగుమతి కంట్రోలు ఆర్డరు (1962) షెడ్యూలు 1 పార్టు 6 లో

—కొరవ 6-వ పేజీలో



కాళహస్తి క్రొత్త మునిసిపల్ ఛేర్మెన్
శ్రీ పి. ఆర్. మాధవరావు

## నేషనల్ లాడ్జి

బ్రాహ్మణ కాఫీ & భోజన హొటల్
ట్రంకురోడ్డు-నెల్లూరు

చాలకాలమునుండి ప్రజల మన్ననల నందుకొన్న నేషనల్‌లాడ్జియందు 31-1-1964 తేదినుండి మరల కాఫీ సెక్షన్ నూతనముగా ప్రారంభించబడినది. కావున తమరెల్లరు ఒకసారి విచ్చేసి రుచిచూచిన యెడల మా ప్రత్యేకత మీకే తెలియగలదు.

ఇట్లు

ప్రో : కె. పి. నరసింహారెడ్డి.

టెలిఫోన్ : 3.

రాజకీయ కల్లోలానికి దారిదీసిన బస్సుల జాతీయకరణం

# కర్నూలుజిల్లాలో ఇది అమలు జరుపబడిన తీరు

## ఇప్పటికైనా ఈరవాణా రాజకీయాలకు దూరంకావాలె

(మా హైదరాబాదు విలేఖరి)

రోడ్డురవాణా జాతీయకరణకు, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయాలకు విడదీయరాని సంబంధంవుంది.


1958 ఏప్రెలులో ఆంధ్రజిల్లాలలో కూడా రోడ్ రవాణా జాతీయకరణపథకాన్ని ప్రవేశపెట్టాలని సంజీవరెడ్డిప్రభుత్వము నిర్ణయించింది. (తెలంగాణాలో గత 30 సంవత్సరాలనుండీ జాతీయకరణ అమల్లోవుంది) ఈ నిర్ణయం ఏ పరిస్థితుల్లో జరిగిందో కాస్త జ్ఞాపకంచేసుకోవటం అవసరం. 1950 నుంచికూడా సంజీవరెడ్డిగారికి కృష్ణాజిల్లాలో అనుయాయులు తక్కువ. రంగా - ప్రకాశంగార్ల నాయకత్వంక్రిందనే అక్కడి కాంగ్రెసువాదులలో అధిక సంఖ్యాకులు వుంటూవుండేవారు. వీరికంతా ఆర్థికసహాయం బస్‌ఆపరేటర్లు, రైసుమిల్లర్లు చేకారని అనాడంతా అనుకునేవారు. ఈ బస్‌ఆపరేటర్లలో కాంగ్రెస్ వాదులుకూడా లేకపోలేదు.

కాంగ్రెసువిధానమైన జాతీయకరణపథకాన్ని అమలుచేసి, ప్రజలకు మేలు చేద్దామనే వుద్దేశ్యంకన్నా, వేరే రాజకీయవుద్దేశాలతో కృష్ణా జిల్లాలో రోడ్ రవాణాసంస్థద్వారా సర్వీసులను ప్రారంభించారనడానికి, ఆ తరువాత జరిగిన సంఘటనలే ఆధారమని చెప్పవచ్చును.

ఏమాత్రం పూర్వప్రయత్నాలు, ఏర్పాట్లులేకుండా, ప్రయివేటుసర్వీసులను నిలిపేసి, కార్పొరేషనుసర్వీసులను ప్రారంభించడంతో చాలాచిక్కులు యేర్పడ్డాయి. ఆదిలో విశాలమైన పెద్దబస్సులుచూసి ప్రజలు మురిసిపోయారు. సకాలంలో బస్సులురావడం, యూనిఫారములోవున్న సిబ్బంది, ఎక్కడపడితే అక్కడ కాకుండా నిర్ణీతస్థావులలోనే బస్సులుఆగడం, రద్దీలేకపోవడంలాంటి సౌకర్యాలు చూసి, ప్రయాణీకులు మురిసిపోయారు. ప్రైవేటు బస్సుల్లోని కండక్టర్లు, డ్రైవర్లవారినుండి, వారి కరకుతనంనుండి బయటపడ్డామని సంతోషించారు.

ఈ పరిస్థితి మూడు మాసాలుకూడా కొనసాగక పోవడం శోచనీయం. బస్సుల

—కొరకు 12-వ పేజీలో




పంచాయతీ ఎన్నికతోపాటే సమితి అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికగూడా జరగాలని; పంచాయతీ అధ్యక్షులేగాక పంచాయతీ సభ్యులందరూ సమితి ఎన్నికకు ఓటర్లుగా వుంటారనే ప్రభుత్వ ప్రతిపాదనకు రాజకీయవాది 'రియాక్షన్'!





టెలిఫోన్ ద్వారా టెలిగ్రాములు
త్వరితముగా బట్వాడా చేయబడతాయి

సికిందరాబాదుని టెలిఫోన్ నంబరుకు* మీ టెలిగ్రాములను పంపించండి.

పిన్నింటి వేణుగోపాల రావు
*టి. ఎస్. 47939
న్యూఢిల్లీ.

మీ సందేశం టెలిగ్రాఫ్ ఆఫీసుకు చేరగానే దానిని వారికి టెలిఫోన్ ద్వారా అందజేస్తారు. ఈ పద్ధతివలన మనిషి ద్వారా అందజేయుటవలన జరిగే ఆలస్యం తగ్గుతుంది.

ఈ పద్ధతి సౌకర్యవంతమైనది; ఎందుకంటే టెలిఫోను నంబరునుదానికి ముందువుంచే టి. ఎస్. అనే అక్షరాలతో సహా—ఒకేమాటక్రింద లెక్కవేస్తారు.

స్థానికముగా టెలిఫోన్ సౌకర్యం వుంటే అన్ని చోట్లా ఈ సదుపాయం వుంటుంది.

సందేశపు కాపీని తపాలా బట్వాడాదారుని వెంటనే పోస్టుద్వారా అందజేస్తారు.

ఫోను ద్వారా మీ టెలిగ్రామును అందుకోండి

ఒకసారి మీ టెలిఫోన్ నంబరును టెలిగ్రాం మెసేజికు ఇవ్వక పోయినా టెలిఫోన్ ద్వారా టెలిగ్రాములను అందజేసే సౌకర్యం కొన్ని నగరాలలో వున్నది. అందుచేత మీ ఫోను నెంబరును టెలిగ్రాఫ్ ఆఫీసులో రిజిస్టరు చేసుకోండి.

మీకు ఇతోధికముగా సేవ చేయడానికి మాతో సహకరించండి.
తపాలు తంతి శాఖ

DA 43/962


## కోవూరు పంచాయతీసమితి అభివృద్ధి కృషి

### అధ్యక్షుని వుత్సాహపూరితమైన పాత్ర

1962 అక్టోబరు 2 తేది ప్రారంభింపబడిన కోవూరు సమితి జిల్లాలోని సంపన్నమైన ప్రదేశాలలో మొదటవస్తుంది. ధనధాన్యాలతో తులతూగే ప్రాంతమైనా, పుట్టు దరిద్రంతో, నిత్య వస్తువులతో దీనాతిదీనంగా వుండే మెట్టప్రాంత సమితులలోని సహకారం, ఔదార్యం అపురూపమైన ప్రాంతం ఇది. వ్యక్తి అధిక్యతలు, గ్రామకక్షలతో నిండిన ప్రాంతం ఇది. అలాంటి సమితిలో అందరి సహకారాన్ని పొందగలిగి, తమకంటే ఎంతోముందు అవిర్భవించిన సమితులకంటే అధ్యున్నతిని సాధించగలిగిన కార్యదీక్ష, చతురత, కీర్తి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులు రెడ్డిగారిది. బి.డి.ఓ., విస్తరణాధికార్లయినా దినంలో కొంతకాలాన్ని అన్యధా వినియోగిస్తారేమో గాని, శ్రీనివాసులురెడ్డి మాత్రం వుదయంనుండి రాత్రివరకు సమితి కార్యకలాపాలలోనే నిమగ్నులైవుంటున్నాడు. శ్రీనివాసులు రెడ్డి సమితికి హోల్‌టైం అధ్యక్షుడంటే సముచితంగావుంటుంది. అదీగాక, ఈనాడు చేతిపైనలు పూడగొట్టుకొని పనిచేసే దాందినుడు ఈ శ్రీనివాసులురెడ్డి. శ్రీనివాసులురెడ్డిలో వుత్సాహం పురకలు వేస్తుంటుంది; ప్రియభాషణము, సమయోచిత వర్తనము, దొరవ అతనిలోని ప్రత్యేక గుణాలు; జిల్లా పరిషత్తు - జిల్లాకాంగ్రెస్ నాయకుల అభిమానానికి నూటికి నూరుపాళ్లు పాత్రంగావడం అతనికున్న ప్రత్యేక అవకాశం. ఈ అన్ని కారణాలతో శ్రీ శ్రీనివాసులురెడ్డిగారి సమితిఅధ్యక్షత విజయవంతమవుతున్నది.

ఈనెల 12, 13 తేదులలో సమితి మేళావుత్సవాలను బ్రహ్మాండంగా ఏర్పాటు చేసాడు శ్రీ శ్రీనివాసులురెడ్డి. అన్నిమేళాలకంటే తనమేళా బ్రహ్మాండంగా వుండాలని



శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి

శ్రీ శ్రీనివాసులురెడ్డి అభిలాష. అదీగాక రాబోవు పంచాయతీఎన్నికల సందర్భంలో తమ కార్యకలాపాలను ఈ రూపంగా ప్రజలకు తెలియచేయడంగూడా వారి ఆకాంక్ష కావచ్చు. అందుకే అవిరామంగా కృషి చేస్తున్నట్లున్నది, అధికముగానే ఖర్చుపెడుతున్నట్లున్నది. ఈ మేళా సంతోషసందర్భంలో సమితి కార్యకలాపాలనుగూర్చి సమీక్షిస్తూ, శ్రీ శ్రీనివాసులురెడ్డి, ఒకసారి వెనుదిరిగి చూచుకుంటున్నారు. తనకు పూర్తి సహకారమిచ్చిన గ్రామస్థులకు, బి. డి. ఓ., విస్తరణాధికార్లకు ధన్యవాదములు చెప్తున్నారు. కోవూరు సమితి సాధించిన ఫలితాలను సంక్షిప్తంగా దిగువ ఇస్తున్నాము.

ఈ సమితిలోని పంచాయతీలసంఖ్య 26; జనాభా 87,000.

సమితి ప్రారంభమయ్యేనాటికి 71 ప్రాథమికపాఠశాలలుండగా క్రొత్తగా 21 ప్రారంభింపబడి, ఈనాడు 92 పనిచేస్తున్నవి; 8889 మంది బాలబాలికలు చదువుకుంటున్నారు. క్రొత్తగా 6 మాధ్యమిక పాఠశాలలు నెలకొల్పబడినవి. ఇవిగాక 5

—కొరకు 11 వ పేజీలో

